
శేరిలింగంపల్లిలో.. బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్


హఫీజ్‌పేట్‌లో.. కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, పూజితాగౌడ్ తదితరులు


శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయంలో.. కార్పొరేటర్లు నాగేందర్ యాదవ్, గంగాధర్‌రెడ్డి, జెడ్సీ శంకరయ్య, డీసీ వెంకన్న, బీజేపీ నాయకులు భాస్కర్‌రెడ్డి


భెల్ స్టేడియంలో బీబీబీ స్కౌట్స్ అండ్ గైడ్స్ కవాతు

గణతంత్ర వేడుకలు


ఖాజాగూడలో..మాజీ కార్పొరేటర్ సాయిబాబా తదితరులు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాలు, యూనివర్సిటీలు, పాఠశాలలు పోలీస్‌స్టేషన్‌లు, ఆర్టీసీ డిపోలలో పలుచోట్ల జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

–శేరిలింగంపల్లి జోన్‌బృందం


చందానగర్‌లో జాతీయ పతాకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు


కొండాపూర్ 8వ బెటాలియన్‌లో పతాకావిష్కరణ




హఫీజ్‌పేట్‌లో బీఆర్ఎస్ నాయకులు గౌతమ్‌గౌడ్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే గాంధీ


గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ..


ఉత్తమ మార్చ్‌ఫాస్ట్ బీబీబీ విద్యార్థులు.. ట్రోఫీతో స్కూలు ప్రిన్సిపాల్ ఉమ,ఉపాధ్యాయులు


శేరిలింగంపల్లిలో.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్, ఇతర నాయకులు


హెచ్‌సీయూలో విద్యార్థుల నృత్య ప్రదర్శన


కొండాపూర్ సంస్కృతి హైస్కూల్‌లో..


మాదాపూర్ శిల్పారామంలో చిన్ముద్ర అకాడమీ బెంగుళూరుకు చెందిన శుభదా ప్రభాకర్ శిష్యబృందం నృత్య ప్రదర్శన


శేరిలింగంపల్లిలో రక్తదాన శిబిరం

వసంత పంచమి.. అక్షరాభ్యాసాలు

శేరిలింగంపల్లి: వసంత పంచమిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డోయన్స్ టౌన్‌షిప్‌లోని విద్యాంజలి హైస్కూల్‌లో గురువారం సరస్వతీ పూజ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులచే మాతాపిత పూజలను చేపట్టారు. ప్రిన్సిపాల్ బాలత్రిపురసుందరి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకగా సామూహిక అక్షరాభ్యాసం

శేరిలింగంపల్లి తారానగర్‌లోని సన్‌షైన్ గ్లోబల్ స్కూల్‌లో 116 మంది విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ చేయించారు. బాల బాలికలకు పలకలను అందజేశారు.కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పవన్, ప్రిన్సిపాల్ రాధిక, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, నాయకులు నివాస్‌రాజ్ ముదిరాజ్, గోపాల్ యాదవ్, మహేష్‌గౌడ్, జయంత్‌కుమార్ పాల్గొన్నారు.

అపర్ణ గ్రాండేలో..

నల్లగండ్లలోని అపర్ణ గ్రాండే సముదాయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో హరీష్ జైన్, బెహరా, పాండే, బ్రహ్మానందం, మిలన్, శివనాయుడు, బిభు మహాపాత్ర పాల్గొన్నారు.


సన్‌షైన్ గ్లోబల్ స్కూల్‌లో చిన్నారులకు పలకలు అందజేస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

రాయదుర్గం: రాయదుర్గంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం హోమం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ కృష్ణగౌడ్, కరస్పాండెంట్ భరత్‌కుమార్, ప్రిన్సిపల్ సుందరి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యాంజలి హైస్కూల్‌లో సరస్వతి పూజలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

‘హాత్ సే హాత్ జోడో’ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి హాజరై వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ద్వారా రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయడం, కాంగ్రెస్ పార్టీ పోరాటాలను, అభివృద్ధిని తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పీసీసీ ప్రతినిధి కోటంరెడ్డి వినయ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కౌసల్ సమీర్, రఘునందన్‌రెడ్డి, సలీం షేక్, ఇమ్రోజ్, శశికాంత్, హరికిషన్, అయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రేమ్‌నగర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్ : ఎఫ్‌సీఐ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ రాజ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మదీనాగూడ, ఆల్విన్ ఎక్స్‌రోడ్డు, టాకిటౌన్ ఏరియా, అరబిందో కంపెనీ, సితార హోటల్ బ్యాక్ సైడ్ ఏరియా ప్రాంతాలలో విద్యుత్ ఉండదని తెలిపారు.

సన్మానం

మియాపూర్ : చందానగర్‌లో సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఆర్మీ ఆఫీసర్ బిహారిలాల్ హాజరయ్యారు. అనంతరం పాఠశాల యాజమాన్యం బిహారిలాల్‌ను శాలువాతో సత్కరించారు. పాఠశాల అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, ఆర్మీ జవాన్లు సందీప్‌కుమార్, దేవేందర్‌సింగ్, పాఠశాల అసోసియేషన్ సెక్రటరీ రఘునందన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి రాంచంద్రారెడ్డి, ట్రెజరర్ నాగభూషణ్‌రెడ్డి, గాలిరెడ్డి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాంకర్ శ్రీముఖి సందడి

మియాపూర్ : చందానగర్‌లో ఓ జువెలరీ షాపును గురువారం యాంకర్ శ్రీముఖి ప్రారంభించారు. షాపింగ్ సెంటర్‌లో నగలను ధరించి సందడి చేసింది. నిర్వాహకులు వెంకటేశ్వర్, బాలకృష్ణ, నాగేశ్వర్‌రావు, ప్రవీణ్‌కుమార్, జగదీశ్వర్‌రావు పాల్గొన్నారు.

అఖండ సంకీర్తన

పటాన్‌చెరు టౌన్: హిందూ సమాజ్ సేవ నవయువక్ సమితి ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని ఐబీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 24 గంటల అఖండ సంకీర్తన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, వినోద్, కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. అలాగే పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

శేరిలింగంపల్లి: ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి సూచించారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నల్లగండ్ల హుడా కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన ఉచి త వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. సిటిజన్ హాస్పిటల్ వైద్య బృందం ఉచిత కంటి పరీక్షలు, ఇ.సి.జీ, బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రావు, ప్రతినిధులు కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్, ప్రకాష్, నాగేష్, విజయ్, సునీత, విజయ, రంగవల్లి పాల్గొన్నారు.


పరీక్ష చేయించుకుంటున్న మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి

పిల్లలను విలువలతో పెంచాలి

హఫీజ్‌పేట్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ దర్శకుడు నాగ్ అశ్విన్ రెడ్డి, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్‌పర్సన్ రాణి రుద్రమదేవిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా నాగ్ అశ్విన్ మాట్లాడుతూ తన మొదటి సినిమా షూటింగ్ విజ్ఞాన్ కళాశాలలో చేశామన్నారు. రత్తయ్య మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుంచే ఉన్నత విలువలతో పెరిగేలా చూడాలన్నారు. మొబైల్ అలవాటుకి దూరం చేయాలన్నారు. తదనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సందీప్ క్రాంతి కిరణ్, ప్రిన్సిపల్ సీహెచ్ మంజుల, కోఆర్డినేటర్స్, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.